

నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం

20 జూన్ 2025 పేజీలు : 08


## భారతీయుల ఆత్మ గౌరవాన్ని చాటిచెప్పిన ప్రధాని మోడీ




ట్రంప్ అబద్ధాలకు వత్తాసు పలుకుతూ.. ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ కమ్యూనిస్టులకు జ్ఞానోదయం కలగాలి

భారత్, పాక్‌ల సీజ్‌ఫైర్‌లో అమెరికా ప్రమేయం లేదని ట్రంప్ ప్రకటన

బీజేపీ నేత మిడతల రమేష్

నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :

కెనడాలో జరుగుతున్న జీ7 దేశాల సదస్సు నుండి అర్ధాంతంగా వెళ్లిపోయిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోడీ తనదైన శైలిలో ట్రంపు వ్యాఖ్యలను తిప్పికొట్టారు. ఆపరేషన్ సింధూర్‌లో ఎవరి మధ్యస్థంతోను కాల్పులు విరమణ చేయలేదని, అలా భ్రమ పడోద్దని ట్రంప్‌కు ఫోన్ ద్వారా స్పష్టంగా చెప్పడం ద్వారా భారతీయుల ఆత్మగౌరవం ఏమిటో ప్రపంచానికి తెలిసి వచ్చింది. ట్రంప్ ఫోన్ చేస్తే మోడీ మోకరిల్లాడని కాంగ్రెస్ -మిగతా 2లో




### ఆధునిక శాస్త్ర సాంకేతిక పద్ధతులను

# రైతులకు చేరువ చేయాలి

జిల్లా కలెక్టర్ ఆనంద్

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

వ్యవసాయ యాంత్రీకరణలో ఆధునిక శాస్త్ర సాంకేతిక పద్ధతులను రైతు లకు మరింత చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ వ్యవసాయ అధికారులకు సూచించారు. గురువారం ఉదయం నెల్లూరులోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో జిల్లాస్థాయిలో వ్యవసాయ యంత్ర పరికరాలను కలెక్టర్ ఆనంద్ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2024-25 సంవత్సరమునకు గాను వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా జిల్లాలో 1452 వ్యవసాయ యంత్ర పరికరాలను రాయితీపై రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ పరికరాల మొత్తం ధర 6 కోట్ల 80 లక్షల 48వేల 750 రూపాయలు కాగా, 2 కోట్ల 86 లక్షల 96 వేల 220 రూపాయలు రాయితీగా మంజూరు చేసినట్లు చెప్పారు. వ్యవసాయ శాఖలోని సిబ్బంది అందరూ టెక్నాలజీపై పట్టు సాధించి, విస్తృతంగా ప్రచారం చేసి రైతులకు ఉపయోగపడేలా చేయాలన్నారు. మట్టి నమూనాల పరీక్షల నుండి, వివిధ పంటల దశలలో అవసరమయ్యే శాస్త్రీయతను రైతులు అంది పుచ్చుకోవాలని కోరారు. ప్రాంతీయంగా రైతుల ఉపయోగపడే పనిముట్లను రూపొందిచాలని పరిశోధన కేంద్రం -మిగతా 2లో

### ఇబ్బందులు తొలగించేందుకు

## ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్

జాయింట్ కలెక్టర్ కార్తీక్

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :



జిల్లాలో రీ సర్వే పూర్తి కాబడిన గ్రామాల్లో జాయింట్ పట్టాదారులుగా నమోదైన రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలైన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం.. మొదలైన పథకా లను పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగించుటకు గాను ప్రభుత్వం ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను రెవెన్యూ డిపార్ట్‌మెంట్ సబ్ డివిజన్ సేవ కోసం నిర్ధారించిన రూ.500 రుసుంను మినహాయింపు ఇచ్చి కేవలం నామమాత్రపు దరఖాస్తు రుసుం రూ.50 సంబంధిత గ్రామ సచివాలయాల్లో చెల్లిస్తే, జాయింట్ పట్టాదారుల భూములను ఉచితంగా సబ్ డివిజన్ చేయనున్నట్లు జేసీ తెలిపారు. ఈనెల 30 తేదీల్లోగా అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ పిలుపునిచ్చారు.

### అభివృద్ధి పనులలో

### నాణ్యత ప్రమాణాలను

# పాటించండి



కమిషనర్ వై.ఓ. నందన్

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించడంతోపాటు వేగవంతంగా పూర్తి చేసేలా కాంట్రాక్టర్లను పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ వై.ఓ. నందన్ ఆదేశించారు. కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో ఇంజనీరింగ్ విభాగం -మిగతా 2లో

### కాకాణి ముందస్తు బెయిల్ పిటిషన్లు విచారణ

# వాయిదా

08 పేజీలో



### నేడే బార్ అసోసియేషన్


# ఎన్నికలు

5లో

త్రిముఖ పోటీలో అభ్యర్థులు

### వైసీపీ నాయకులు దువ్వూరును

## పరామర్శించిన పూజిత రెడ్డి



ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :

దువ్వూరువారిపాలెం వైసీపీ సీనియర్ నాయకులు దువ్వూరు విజయ్‌భాస్కర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత రెడ్డి ఆయనను పరామర్శించారు. గురువారం దువ్వూరు నివాసానికి చేరుకుని పరామర్శించి కుటుంబ సభ్యులను కలిశారు. ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైసీపీ నాయకులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డితోపాటు -మిగతా 2లో

# జ్ఞానమ్మ కుటుంబానికి మేకలు అందజేత

**ముఖ్యమంత్రి చంద్రబాబు, మార్గదర్శి నాగేశ్వరరావు, ఆర్డీవో పావనిలకు కృతజ్ఞతలు తెలిపిన జ్ఞానమ్మ దంపతులు**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బంగారు కుటుంబంగా ఎంపికైన జ్ఞానమ్మ కుటుంబానికి మార్గదర్శి నాగేశ్వర్‌రావు గురువారం మేకలను అందజేశారు. గత నెలలో ఆత్మకూరుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాంతంలోని చెర్లోయడవల్లి గ్రామంలో నివసించే జ్ఞానమ్మ అనే గిరిజన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా గుర్తించారు. వారి ఆర్థిక అభివృద్ధి కోసం మార్గదర్శిగా సాహెూ ఫౌండేషన్ అధినేత పడచల నాగేశ్వరరావు అనే దాతను సమకూర్చారు. వారు ఇటీవల ఇక్కడికి విచ్చేసి జ్ఞానమ్మ కుటుంబ అభివృద్ధి కోసం ఆర్డిఓ పావని, జ్ఞానమ్మ కుటుంబ సభ్యులతో చర్చించి వారి కోరిక మేరకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించి వాటితో మేకలు కొనుగోలు చేసేందుకు నిర్ణయించారు. ఆ కుటుంబ ఆర్థిక అభివృద్ధి కోసం మార్గదర్శిగా నిలిచిన దాత నాగేశ్వరరావు 12 మేకలను ఆ కుటుంబానికి గురువారం అందించారు. ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా తమ అభివృద్ధి కోసం జీవనాధారంగా మేకలను ఇచ్చిన మార్గదర్శి నాగేశ్వరావుకు, ఈ కార్యక్రమానికి శ్రీకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఆత్మకూరు ఆర్డీవో పావనికి బంగారు కుటుంబ సభ్యులైన జ్ఞానమ్మ దంపతు



లు ధన్యవాదాలు తెలిపారు. పెద్దలందరి ఆశయానికి అనుగుణంగా తాము కష్టపడి మేకలను మేపుకొని తమ ఆర్థిక అభివృద్ధిని మెరుగుపరుచుకుంటామని వారు తెలిపారు. మేకలు అందించిన అనంతరం ఆర్డిఓ బి.పావని గ్రామానికి విచ్చేసి దాత నాగేశ్వరరావు అందించిన మేకలను పరిశీలించి జ్ఞానమ్మ కుటుంబానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జ్ఞానమ్మ తమ ఇంటి నిర్మాణానికి కూడా సహకారం అందించమని ఆర్డిఓను కోరారు.

## కంచర్ల రామయ్య మృతి తీరని లోటు : ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విద్యావేత్త, కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య మృతి తీరని లోటు అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఒక పాత్రికేయులుగా జీవితాన్ని ప్రారంభించి.. కళాశాల కరస్పాండెంట్‌గా వేలాది మందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. కందుకూరు ప్రాంతానికే తలమానికమైన ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీని స్థాపించి వేల మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించారన్నారు. రామయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అలాగే ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కి, వారి కుటుంబానికి దేవుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఆదాల కుటుంబ సభ్యులు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు గురువారం ఉదయం తిరుమలలోని శ్రీవారి ఆలయంలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ ఆదాల, వారి కుటుంబ సభ్యులు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారిని నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి దర్శించుకున్నారు.

## ఆదాల ఆశీస్సులు తీసుకున్న నిషిత



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జ ఆదాల ప్రభాకర్ రెడ్డిని గురువారం నెల్లూరులోని ఆయన కార్యాల యంలో ఇటీవల విడుదలైన ఈసెట్-25 ఫలితాలలో అగ్రి ఇంజినీరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 24వ ర్యాంకు సాధిం చిన రేవూరు నిషిత కలిసి ఆశీస్సులు తీసుకుంది. తన విద్యకు అవసరమైన ఆర్థిక సహాయ సహకారాలను అందించి ప్రోత్సహించిన మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఈ సందర్భంగా రేవూరు నిషిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ఆదాలను కలసిన విశ్రాంత ఉపాధ్యాయుడు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయుడిగా ఇటీవల రిటైర్ అయిన బొడ్డు పెంచలయ్య యాదవ్ గురువారం సాయంత్రం నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ ఆదాల ప్రభాకర్ రెడ్డిని నెల్లూరులోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతోపాటు యూనియన్ నాయకులు సుధాకర్ రావు, వెంకటేశ్వర్లు, వీజేజే జయరాజ్ తదితరులు ఉన్నారు.

## 20 నుంచి ఎన్‌సీసీ 9వ వార్షిక శిక్షణ శిబిరం

### ఎన్సీసీ సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** 10ఆంధ్ర నెవెల్ నెల్లూరు ఎన్‌సిసి లెఫ్ట్ నెంట్ కమాండర్ గణేష్ గోదంగవే ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి 29 వరకు విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇన్సిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్‌సిసి 9వ వార్షిక శిక్షణ శిభిరం నిర్వహించబడుతుందని ఎన్‌సిసి సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు తెలిపారు. గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలోని వివరాలిలా ఉన్నాయి. ఈ శిక్షణ శిభిరంలో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, కర్నూల్, చిత్తూరు, కడప జిల్లాలకు చెందిన వివిధ కళాశాలలు.. ఉన్నత పాఠశాల లకు చెందిన 600 మంది ఎన్‌సిసి నేవెల్ క్యాడేట్స్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ శిబిరం ద్వారా విద్యార్థులను ఉత్తమ పౌరులు గాను.. భావిభారత వీర సైనికులుగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యమన్నారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## గడ్డివామి దగ్ధం.. రూ.30వేలు నష్టం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వెన్నవాడలో పసుపులేటి చెంచయ్య అనే రైతుకు చెందిన వరి గడ్డివామి గురువారం అగ్నికి ఆహుతి కాగా దాదాపు రూ.30 వేలు నష్టం వాటిల్లింది. సమీపంలోని విద్యుత్ వైర్ల వలన ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. నిరుపేద రైతు తన గడ్డివామి దగ్ధం కావడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ప్రమాదం సమా చారంతో ఆత్మకూరు అగ్నిమాపక కేంద్రం వారు వచ్చి మంటలను ఆర్పారు.

## భారతీయుల ఆత్మ గౌరవాన్ని చాటిచెప్పిన ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

కమ్యూనిస్టులు దేశవ్యాప్తంగా విష ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మా దేశ వ్యవహారాలు మేము చూసుకుంటాం.. మూడో వ్యక్తి ప్రమేయానికి ఆస్కారం ఇవ్వం.. వాణిజ్య ఒప్పందాల ప్రస్తావనే లేదని ట్రంపకు వివరిస్తున్నప్పుడు ట్రంప్ మౌనంగా వినడం తప్ప మారు మాట్లాడలేదు. జీ7 దేశాలు సదస్సు ముగిసిన వెంటనే అమెరికా రావాలని ట్రంపు కోరగా రావడానికి కుదరదని చెప్పారు. ట్రంప్‌ను భారత దేశానికి ఆహ్వానిస్తే తప్పక వస్తానని బదులిచ్చారు. తన వల్లే భారత్ పాక్‌లు కాల్పులు విరమణ చేశాయని అంతర్జాతీయంగా ట్రంప్ చేసుకుంటున్న గ్లోబల్ ప్రచారానికి తెరపడిందని బీజేపీ నేత మిడతల రమేష్ తెలిపారు. భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణలో అమెరికా ప్రమే యం లేదని స్వయంగా ట్రంపు ప్రకటించడం కాంగ్రెస్ కమ్యూనిస్టులు గుర్తించుకోవాలన్నారు. ఇప్పటికైనా ఈ దేశంలో కాంగ్రెస్ కమ్యూనిస్టులు భారతీయుల ఆత్మగౌరవాన్ని ప్రధాని మోడీ కాపాడే వ్యక్తిగా ప్రచారం చేస్తే మిమ్మల్ని ప్రజలు విశ్వసిస్తారని రమేష్ తెలిపారు.

## అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించండి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. శానిటేషన్ విభాగానికి ఇంటింటి చెత్త సేకరణకు అవసరమైన వాహనాలను సమకూర్చి, వాటి నిర్వహణ బాధ్యతలను కాంట్రాక్టర్లు చూసుకోవాలని తెలిపారు. అన్ని ప్రధాన డివిజన్లలో అవసరమైన డివైడర్ల నిర్మాణం, డివైడర్ల పెయింటింగ్ పనులు, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు పెయింటింగ్ పనులను నిర్దేశించిన సమయానికి పారదర్శకంగా పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. సమావేశంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్‌మోహన్‌రావు, ఈఈలు శేషగిరిరావు, రహంతు జానీ, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారావు, డీఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు దువ్వూరును పరామర్శించిన పూజిత రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

విజయభాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూజిత రెడ్డి మీడియాతో మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. తమ తండ్రి అప్పజెప్పిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినప్పటికీ ఇది అన్యాయమని తెలుసుకున్న ప్రజలు మా కుటుంబానికి అండగా నిలిచారని ఆమె పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదం.. సర్వేపల్లి కుటుంబ సభ్యుల అభిమానం నిండుగా ఉన్నాయన్నారు. కాకాణి తప్పు చేయలేదనే భావన ప్రజల్లో బలంగా ఉందని ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుగుణ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, స్థానిక సర్పంచ్ కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యులు నవీద్ బాషా, పార్టీ సీనియర్ నాయకులు పోచారెడ్డి చెంగారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధునిక శాస్త్ర సాంకేతిక పద్ధతులను రైతులకు చేరువ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)




వారికి సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారిణి పి.సత్యవాణి మాట్లాడుతూ.. నియోజక వర్గ వారీగా ఎన్ని పరికరాలు ఎంత సబ్సిడీ ఇచ్చారో వివరించారు. వీరితో పాటుగా ఆగ్రోస్ రీజనల్ మేనేజర్ విద్యాసాగర్, సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లతో తహశీల్దార్ సమీక్షా సమావేశం

- రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశం
- ప్రతినెల సమీక్ష సమావేశం ఉంటుందని వెల్లడి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలం తహసిల్దార్ కార్యాలయంలో గురువారం తహసిల్దార్ బూదూరు పద్మావతి ఆధ్వర్యంలో ప్రభుత్వ చౌక దుకాణాల డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి మండలంలోని రేషన్ డీలర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పద్మావతి రేషన్ డీలర్లకు పలు సూచనలు జాగ్రత్తలు తెలియజేశారు. డీలర్లు ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిత్యవసర సరుకులు క్రమం తప్పకుండా అందజేయాలని సూచించారు. రికార్డులు సక్రమముగా నిర్వహించి స్టాక్ రిజిస్టర్‌లో సరుకుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఇకపై ప్రతినెల డీలర్లకు సమీక్షా సమావేశం ఉంటుందని పూర్తి సమాచారంతో సమావేశానికి రావాలని తహసిల్దార్ పద్మావతి డీలర్లను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ శివయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యశ్వంత్, మన్యం జితేంద్ర గౌడ్, మండలంలోని చౌక దుకాణాల డీలర్లు హాజరయ్యారు.

# పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ఆర్థికసాయమందించండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజక వర్గ అభివృద్ధికై తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా ఆర్థిక సహకారం అందించమని ఉదయ గిరి అభివృద్ధి ఫోరం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడును కోరింది. ఈ మేరకు ఫోరం ప్రతినిధులు వివిఎస్‌ఆర్ మూర్తి, ఎండి ఖాజ గురువారం పంపిన ఒక వినతి పత్రంలో కోరారు. నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడివుందని, ఇక్కడి వేలాది ఎకరాల వ్యవసాయ భూములు సాగు నీటికి నోచక బంజరు భూములుగా ఉండి పోయాయని అన్నారు. పారిశ్రామికంగా ఎటువంటి అభివృద్ధి ఎరుగని, ఉపాధి అవకాశాలు లేని ఉదయగిరి ప్రాంతలో ఎక్కువగా వలస కార్మికులు అధికంగా ఉన్నారని తెలిపారు. దశాబ్దాలుగా ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై జిల్లాలో అత్యంత వెనుకబడి వున్న ఉదయగిరి నియోజక వర్గ అభివృద్ధి కోసం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తమవంతుగా ప్రయత్నిస్తున్నారని తమరి నుంచి కూడా సహాయ సహకారం కోరుతున్నామన్నారు. వెనుకబడిన ఉదయగిరి ప్రాంతానికి టిటిడి తరఫున చేయూత నందించి, ఇక్కడి పేద బడుగు వర్గాల ప్రజల బ్రతుకులు మెరుగుపర్చుదురని వారు తమ వినతి పత్రంలో కోరారు. నర్రవాడలోని శ్రీ వెంగమాంబ పేరంటాలు ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం టిటిడి వసతి గృహం, సత్రాలు నిర్మించాలని వారు కోరారు. ఉదయగిరిలో కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించిన టీటీడీ కళ్యాణమండప భవన సముదాయాన్ని ఆధునీకరించి తగిన సౌకర్యాలు కల్పించి వినియోగంలోకి తేవలసిందిగా కోరారు. వింజమూరు పట్టణంలోను, వరికుంటపాడు లోను టీటీడీ కళ్యాణ మండపాలు నిర్మించ వలసిందిగా కోరారు. ఉదయగిరిని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి పర్చేందుకు, ఉదయగిరిలోని విజయనగర రాజుల కాలంనాటి సుప్రసిద్ధ శ్రీరంగనాయకుల స్వామి ఆలయాన్ని ఇక్కడి కళ్యాణమండపాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ ప్రాంతంలోని నల్లగొండ్ల, సిద్దేశ్వరం, భైరవకోన ఆలయాలకు టీటీడీ ఆర్థిక సహాయం అందించి అభివృద్ధి చేయాలని కోరారు. తద్వారా చారిత్రక ప్రసిద్ధి చెందిన ఉదయగిరికి తగిన గుర్తింపు లభిస్తుందని, ఉదయగిరి ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దీనివలన నర్రవాడ శ్రీ వెంగమాంబ దేవస్థానం, ఉదయగిరి శ్రీ రంగనాయకుల స్వామి చారిత్రక ఆలయం, ఘటిక సిద్దేశ్వరం, భైరవకొనలోని శివాలయాలకు ప్రాచుర్యం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఉదయగిరిలాంటి వెనుకబడిన ప్రాంతంలోని పుణ్యక్షేత్రాల అభివృద్ధికి టిటిడి ఆర్థికసాయం అందించాలని వారు కోరారు.

# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఎన్డీఏ కోటమి ప్రభుత్వ ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, కావలి నియోజక వర్గం వైసీపీ ఇన్చార్జి రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అరాచకాలను అవినీతిని సోషల్ మీడియాలో ప్రశ్నిస్తూ.. మీడియాలో ప్రచురిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అలాగే టీడీపీ అక్రమ కేసులు పెట్టి రిమాండ్‌లో ఉన్న ఆత్మకూర్ రాజేష్, జర్నలిస్ట్ శ్రావణ్ కుమార్‌ను గురువారం కావలి కారాగారానికి వెళ్లి పరామర్శించి జరిగిన విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలన ప్రక్కదోవ పట్టించి కక్షపూరితమైన పరిపాలన చేస్తున్నారని, అలాగే బోగోలు మండలం కడనూతలకు చెందిన ఒక స్థలం వివాదాలు వైసిపి నాయకులు కొట్టి వారి మీదే అక్రమ కేసులు ఎంతవరకు సమంజసం అని, దీనికి తెలుగుదేశం పార్టీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్మికుల నిరసన ప్రదర్శన




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఆర్టీసీ డిపో గ్యారేజి ఎదుట స్టాఫ్అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం వివిధ సమస్యలు పరిష్కారం కానందున నిరసన ప్రదర్శన నిర్వహించారు. 10గంటల పనివిధానం, మహిళలకు రాత్రివేళ షిఫ్ట్‌డ్యూటీలు తదితరాలకు వ్యతిరేకంగా ఈనిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపోకమిటీ గౌరవాధ్యక్షుడు షేక్ మొహ్మదాలీ, రీజనల్ వైస్‌ప్రెసిడెంట్ యు.నరశింహులు, కార్యదర్శి ఏ.వెంకటేశ్వర్లు, ప్రచారకార్యదర్శి ఎం.చెన్నయ్యలు ప్రసంగించారు. కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్‌కోడ్‌లు అమలుచేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్నియూనియన్ల జాయింట్‌యాక్షన్‌కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజారంతుల్లా, యు.పెంచలయ్య, ఎస్.శ్రీనయ్య, ఎన్.పెంచలయ్య, నబీఖాన్, ఇస్మాయిల్, అలీఅహ్మద్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని గోకుల్ బృందావనం క్రాస్ రోడ్డు వద్ద గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన సైదాపురం తహశీల్దార్ కార్యాలయంకు దగ్గరలో మెయిన్ రోడ్డు పక్కన చెట్టుకు వేలాడుతున్న మృత దేహం కలకలం రేగింది. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం చంగనపల్లి రోడ్డు ఏగోకుల బృందవనం రోడ్డు సమీపంలో గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్థానికులకు కన్పించడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. మృతుడికి సుమారు 40 ఏళ్ళ వయస్సు ఉంటుందని, ఒంటిపై నలుపు రంగు షర్టు, బులుగు రంగు డ్రాయర్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఈ మృతుడిని ఎవరైనా గుర్తించినట్లయితే వివరాలు తెలిసిన వారు మృతుడి బంధువులు ఎవరైనా ఉంటే సైదాపురం పోలీస్ స్టేషన్‌కు 9440796345కు మృతుడి ఆచూకీ తెలపగలరని ఎస్ఐ ఎన్.క్రాంత్ కుమార్ తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ ఖాదర్బాషా కుటుంబాన్ని గురువారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వారి గృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా కల్పించారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో సుమారు 40 సంవత్సరాలుగా సీనియర్ పాత్రికేయ రంగంలో రారాజుగా రాణించి అంతేకాకుండా ఆర్య వైశ్యులలో ప్రముఖులుగా ఉండి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటూ అనేకమైన చర్చిలమైన సమస్యలను తన పాత్రికేయ రంగములు రాణించి ఎన్నో సంచలనాత్మకమైన స్టోరీలను రాసి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్న ఓలేటి నాగేశ్వరరావు ఆకస్మిక మరణం అందరికీ తెలిసిందే. గురువారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులు పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కార్యకర్తలు ఉన్నారు.

# పిల్లల సమగ్ర అభివృద్ధికి ప్రీ స్కూల్ మూలం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రీ స్కూల్ కార్యకలాపాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని సిడిపిఓ పద్మజాకుమారి తెలిపారు. గురువారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు ప్రీ స్కూల్ పిల్లలకు అందించాల్సిన పీపీ వన్ పీపీ 2 పాఠ్య పుస్తకాలను అందజేశారు. మూడు సంవత్సరాల నిండిన పిల్లలకు పీపీ వన్ పుస్తకాలు నాలుగు సంవత్సరాలు నిండిన పిల్లలకు పీపీ2 పుస్తకాలు ద్వారా విద్యా బోధన చేయవలసి ఉందన్నారు. వీటిలో ఆటలు పాటలు కథలు బొమ్మలు గీయడం చేతి పనులు, ఇతర అభ్యాసన కార్యకలాపాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యకలాపాలతో పిల్లల సామాజిక భావోద్వేగ అభిజ్ఞ, శారీరక నైపుణ్యాలను పెంపొందించడానికి సహాయపడతాయని తెలిపారు. పిల్లలకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్య నైపుణ్యాల అభివృద్ధి నేర్పించడం జరుగుతుందన్నారు. ఇతరులతో కలిసి పనిచేయడానికి పంచుకోవడానికి, సహకరించుకోవడానికి అలవాటు పడతారన్నారు. పిల్లలు తమ కండరాలను అభివృద్ధి చేసుకోవడానికి, సమన్వయం పెంచుకోవడానికి శారీరక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. రంగు రంగుల బొమ్మలు పజిల్స్ బ్లాక్స్ పాటలు కథలు చేయించాలన్నారు. సమయ ప్రణాళిక ప్రకారము ప్రీస్కూల్ కార్యకలాపాలను కార్యకర్తలు సక్రమంగా నిర్వహించాలన్నారు. పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఓ శర్మిష్టా సుహాసిని తేజస్విని నాగేశ్వరమ్మ సుజాత విజయలక్ష్మి షకీలా పాల్గొన్నారు.

### ముగ్గురు సూపర్వైజర్లు బాధ్యతలు స్వీకరణ

వింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్టులో గురువారం ముగ్గురు సూపర్వైజర్లు బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేస్తున్న ఇద్దరు బదిలీపై ఆత్మకూరు కావలికి వెళ్లారు కావలి నుండి సుహాసిని ఉదయగిరి నుండి తేజస్విని ఆత్మకూరు నుండి నాగేశ్వరమ్మలు బాధ్యతలు స్వీకరించగా ఇక్కడ నుండి శ్రీదేవి ఆత్మకూరుకు హైమావతి కావలికి బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్లిన బదిలీపై వచ్చిన వారిని ఘనంగా సన్మానించారు.

# పన్నులు సకాలంలో వసూలు చేయాలి : డీఎల్‌పీఓ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గ్రామపంచాయతీలో కార్యకర్తలు ప్రజల నుంచి పన్నులు సకాలంలో వసూలు చేసి పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని ఆత్మకూరు డిఎల్పిఓ షేక్. నయీం పేర్కొన్నారు. ఆయన గురువారం మండలంలోని గండిపాలెం గ్రామపంచాయతీని కమిటీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీకి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. పన్నుల వసూళ్లలో కార్యదర్శులు చురుకుగా ఉండాలన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో పంచాయతీలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఉపయోగం లోకి తెచ్చి వర్మి కంపోస్ట్ ఎరువును తయారు చేయాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లు ప్రతిరోజు తడి పొడి చెత్తను సేకరించి డంపింగ్ కేంద్రానికి చేర్చాలన్నారు. ప్రభుత్వం కేటాయించే లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతమైన చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కరీముల్లా పంచాయతీ కార్యదర్శి ఏ.వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమ పరిశీలకునిగా మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం మాజీ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడిని విజయనగరం జిల్లా నెల్లిమర్లలో జూన్ 21వ తేదీన జరగబోయే యోగాంధ్ర కార్యక్రమానికి పరిశీలకులుగా నియమించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు నెలిమర్లలో తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షులు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అలాగే నియోజకవర్గంలోని మండలాల వారీగా నాయకులు వారి వారి పంచాయతీలలోని నాయకులతో సమావేశమై దిశా, నిర్దేశం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆగ్రో చైర్మన్ మాలేపాటి సుబ్బరాయుడు తెలిపారు.

## జిల్లా కార్యవర్గ సమావేశం



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణం లోని డిప్లొమా ఇంజనీరింగ్ అధికారుల అసోసియేషన్ హాల్ నందు జిల్లా శాఖ కార్య వర్గ ప్రథమ సమావేశంను జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనాథ్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈసంఘం ఏర్పాటు ఆవశ్యకత, పని విధి విధానాలు పై రాష్ట్ర కార్య వర్గ అసోసియేట్ ప్రెసిడెంట్ రియాజుద్దీన్ వివరించారు.అసోసియేషన్‌ను ఎలా బలోపేతము చేసుకొని ముందుకు పోవాలి తదితర విషయాలను జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనాథ్ హాజరైన కార్యవర్గ సభులకు వివరించారు. ఈ సమావేశంకు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.శ్రీనాథ్, పి.పెంచలయ్య, కె.వి. కోటేశ్వర రావు, జి.శ్రీనాథ్, వి.దామోదరం, రిటైర్డ్ ఏఓ పరమేష్, రిటైర్డ్ ఏఈ, శ్రీ శంకరామ్, రిటైర్డ్ ఏఈ, జాన్సన్, రిటైర్డ్ ఏఈ, సుధాకర్, రిటైర్డ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పిల్లలు ప్రైవేటు పాఠశాలలో 50శాతం రాయితీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50శాతం రాయితీ కల్పించాలని కోరుతూ నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌కు నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ అధ్యక్షుడు ఇసనాకుల మల్లికార్జున్ గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ డీఈఓకి ఫోన్ ఫోన్ ద్వారా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50శాతం రాయితీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కావున ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జర్నలిస్టుల మిత్రులందరూ 50శాతం రాయితీ కొరకు డీఈఓకి పిల్లల వివరాలు తెలియజేస్తే స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి అమలు చేస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో కెమెరామెన్లు ప్రవీణ్, ప్రదీప్, మనోజ్, సురేంద్ర, అభిషేక్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మోడీ సర్కార్‌తో వాహనదారులకు భారీ ఆదా

- బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికతతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్ విధానం వాహనదారులకు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుందని బిజెపి నెల్లూరు జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ ప్రశంసించారు. రూ.3వేలతో ఏడాదికి 200 టోల్ ట్రిప్పులు తిరిగే అవకాశం కల్పించడం మోడీ ప్రభుత్వ గొప్ప నిర్ణయం. ఇది ఒక్కో ట్రిప్పుకు కేవలం రూ.15 మాత్రమే ఖర్చయ్యేలా చేస్తుంది. ప్రస్తుతం దీనికి రూ.10వేలు అవుతుండగా, రూ.7వేలు వరకు ఆదా అవుతుందని ఆయన వివరించారు. ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించాలనే మోడీ గారి సంకల్పానికి ఇది నిదర్శనం. జాతీయ రహదారులపై ఈ కొత్త విధానం లక్షలాది మందికి లబ్ధి చేకూరుస్తుంది' అని చిలకా ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మద్దూరు రాజగోపాల్ రెడ్డి మండల కాంగ్రెస్ కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని వారన్నారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పేద బడుగు బలహీన వర్గాల వారికి అనేక సంక్షేమాలను అమలుపరిచి వారి యొక్క జీవనోపాధికి కృషి చేసిందన్నారు. అలాగే పేదలకు పక్కా ఇల్లు రైతులకు భూములు ఇచ్చి వారికి జీవనాధారాన్ని అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. సుమారు 140 సంవత్సరాలు చరిత్ర కలిగిన కాంగ్రెస్‌పార్టీ అపారమైన సముద్రం లాంటిదని ఇది ఎప్పటికీ చెదిరిపోదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసే పార్టీ అని తెలిపారు. అలాంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో ఒక కీలకమైన వ్యక్తిగా కొనియాడ పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఉన్నారు.

# చివరి ఆయకట్టు వరకు కండలేరు జలాలు విడుదల

- ఐఏబి తీర్మాణ నిబంధనల ప్రకారమే కేటాయింపులు
- 1.60 లక్షల ఎకరాలకు.. 16 టీఎంసీల నీరు సిద్ధం
- ఎస్ఎస్ఎల్పీ, ఎస్పీ డివిజన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి.గజేంద్రరెడ్డి



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్న్యూస్ :** తెలుగుగంగలో అంతర్భాగమైన కండలేరు రిజర్వాయర్ పరివాహక ప్రాంతాల్లో రెండవ పంట సాగుచె స్తున్న రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందిస్తున్నట్లు ఎస్ఎస్ఎల్పీ, ఎస్పీ డివిజన్-2 నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి గజేంద్రరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక దర్గామిట్ట వద్ద ఉన్న ఎస్ఎస్ఎల్పీ ఎస్పీ డివిజన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయ చాంబర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐఏబీ తీర్మానం ప్రకారం కండలేరు రిజర్వాయర్ నుంచి గత నెల 5న ప్రారంభమైన నీటివిడుదల ప్రక్రియ కోటాను యథావిధిగా కొనసాగిస్తున్నామని, రైతులు కూడా ముందస్తు జాగ్రత్త నిమిత్తం ఆయా కెనాల్స్సమీపంలో ఉన్న చెరువులకు నీటిని మళ్లించుకొని నింపుకుంటున్నారని, ఎక్కడ కూడా నీటి వృథాకు అవకాశం లేకుండా స్పెషల్ మానిటరింగ్ చర్యలతో ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కండలేరు జలాశయం కింద1.60 లక్షల ఎకరాల ఆయకట్టు పంటలకు సాగునీరు అందించే ఉద్దేశ్యంతో 16 టీఎంసీల నీరు సిద్ధంగా ఉంచామన్నారు. ప్రస్తుతం కండలేరు రిజర్వాయర్‌లో నీటి నిల్వలు 35.956 టిఎంసీలు ఉండగా, అందులో నుంచి హెడ్ రెగ్యులేటర్ నుంచి ఔట్ ఫ్లో ద్వారా రోజు వారి కోటా కింద బుధవారం 2,430 క్యూసెక్కులు, లో లెవల్ స్లూయిజ్ ద్వారా 70 క్యూసెక్కులు, హైలెవల్ స్లూయిజ్ ద్వారా మరో 50 క్యూసెక్కుల చొప్పున మొత్తం 2550 క్యూసెక్కుల నీటిని బయట ప్రాంతాలకు విడుదల చేస్తున్నామని.. అదేవిధంగా ఆవిరి రూపాన మరో 300 క్యూసెక్కులు బయటకు వెళుతున్నట్లు తెలిపారు. కండలేరు జలాశయం ఆనకట్ట భద్రతతోపాటు, పరిసర ప్రాంతాల్లోని కెనాల్స్, హెడ్ రెగ్యులేటర్, లోలెవెల్, హైలెవెల్ స్లూయిజ్ కాలువలపై నిఘా ఉంచడం జరిగిందన్నారు. రెండవ పంటకు సంబందించి ప్రస్తుతం కండలేరు నుంచి విడుదల చేస్తున్న నీరు సజావుగా తరలిపోతుందని, సంవృద్ధిగా వర్షాలు భారీగా కురిస్తే.. ఉన్నతాధికారుల ఆదేశాను సారం నీటివిడుదలను తాత్కాలికంగా ఆపడం జరుగుతుందన్నారు. కండలేరు జలాశయం ఆనకట్ట పటిష్టత నీటి నిల్వ, కెపాసిటీ, వాడెగ్యులేటర్ స్థితిగతులు, ప్రస్తుత నీటిమట్టం, సాగు, త్రాగు అవసరాలకు నీటి విడుదల ప్రక్రియలపై స్పెషల్ మానిటరింగ్ చర్యలతో అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛమైన జలాలను సమృద్ధిగా అందించే కల్పతరువుగా ప్రసిద్ధిగాంచిన కండలేరు నీటి పొదుపులో ప్రజలు, రైతులు భాగస్వాములు కావాలని, ఇప్పటివరకు కండలేరు రిజర్వాయర్ కింద రెండవ పంట సాగుకు సంబంధించి 1.60 లక్షల ఎకరాల పంట సాగు లక్ష్యం కాగా.. ఇప్పటివరకు 85 వేల ఎకరాల్లోపు రైతులు దశల వారీగా పంటలు సాగు చేస్తున్నారని, మిగిలిన రైతులు కూడా త్వరితగతిన ప్రక్రియను ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఎల్పీ, ఎస్పీ సబ్డివిజన్-2 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మిసాల రేవతి, అసిస్టెంట్ ఇంజనీర్లు కె తిరుమలయ్య, పీవీ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తదితరులు పాల్గొన్నారు.

# నేడే బార్ అసోసియేషన్ ఎన్నికలు

▸ త్రిముఖ పోటీలో అభ్యర్థులు

**నెల్లూరు లీగల్, మేజర్న్యూస్ :** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన, మేధావులైన న్యాయవాదులకు నిలయమైన నెల్లూరు బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం జరుగనున్నాయి. జిల్లా కోర్టు భవనాలలో ఉన్న నెల్లూరు బార్ అసోసియేషన్ హాల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5:30వరకు పోలింగ్ జరుగుతుంది. బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారులుగా బి. శ్రీనివాసన్, సి.విరత్నంలు బార్ కార్యవర్గ ఎన్నికలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అభ్యర్థులు తమ ఓటు హక్కును ఉపయోగించే సందర్భంలో తమ గుర్తింపు కార్డును కూడా తెచ్చుకోవాలని ఎన్నికల అధికారులు కోరారు. కాగా నెల్లూరు బార్అసోసియేషన్ ఎన్నికలలో మూడు న్యాయవాద ప్యానెల్స్ నడుమ త్రిముఖ పోటీ నెలకొని ఉంది. వీసీఎస్ఆర్ కుటుంబ న్యాయవాద ప్యానెల్ నుంచి ప్రెసిడెంట్ అభ్యర్థిగా సీనియర్ న్యాయవాది పి.అయ్యప్పరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా సీనియర్ న్యాయవాది ఈదురు భాస్కరయ్య, జనరల్ సెక్రెటరీ అభ్యర్థిగా సీనియర్ న్యాయవాది ఎన్.నాగరాజు, మహిళా న్యాయవాదుల రిప్రజెంటేటివ్ సి.రమాదేవి పోటీ బరిలో ఉన్నారు. అలాగే న్యాయవాద ఐక్యవేదిక ప్యానెల్ తరపున బార్ ప్రెసిడెంట్ పదవికి సీనియర్ న్యాయవాది వి.ఉపేంద్ర, వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా సీనియర్ న్యాయవాది జల్లి పద్మాకర్, జనరల్ సెక్రెటరీ అభ్యర్థిగా సీనియర్ న్యాయవాధి ఎస్.అంకయ్య, మహిళా న్యాయవాదుల రిప్రజెంటేటివ్‌గా సీనియర్ న్యాయవాది బి.లక్ష్మమ్మ, పోటీ బరిలో ఉన్నారు. అలాగే జాతీయ ఐక్యవేదిక తరపున ప్రెసిడెంట్ పదవికి సీనియర్ న్యాయవాది డి.రాజేంద్రప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా సీనియర్ న్యాయవాది బిఎస్ రంగ రాజన్, జనరల్ సెక్రెటరీ అభ్యర్థిగా సీనియర్ న్యాయవాది నవీన్, మహిళా న్యాయవాదుల రిప్రజెంటేటివ్‌గా సీనియర్ న్యాయవాది బి.కృష్ణవేణి పోటీ బరిలోఉన్నారు. జాయింట్ సెక్రటరీ పదవి కొరకు నలుగురు న్యాయవాదులు పోటీ బరిలో ఉన్నారు. లైబ్రరీ సెక్రెటరీ, స్పోర్ట్స్ సెక్రటరీ ఒక్కొక్క పోస్టుకు ముగ్గురు న్యాయవాద అభ్యర్థులు పోటీ బరిలో ఉన్నారు. అలాగే మూడు సీనియర్ ఈసీ మెంబర్ల పదవులకు 9 మంది న్యాయవాదులు పోటీ బరిలో ఉన్నారు. అలాగే ఐదు జూనియర్ ఈసీ పదవులకు 15 మంది న్యాయవాదులు పోటీ బరిలో ఉన్నారు. కాగా గత నెల నుంచి అభ్యర్థుల నడుమ పోటాపోటీ ప్రచారం జరిగింది, అభ్యర్థులు న్యాయవాదుల ఇంటింటికి ప్రచారం చేశారు. పోటీ బరిలోనున్న అభ్యర్థుల గుణగణాలు పరిశీలిస్తున్నారు. అభ్యర్థుల గెలు పు ఓటముల విషయం ఓట్ల లెక్కింపు తరువాత అదేరోజు రాత్రికి పలితాలు ప్రకటిస్తారు. కాగా ఈ దఫా బార్ కార్యవర్గ ఎన్నికలలో న్యాయవాద ఓటర్లుగా అధిక శాతం యువకులు ఉండటం విశేషం.

# నేటి నుంచి శ్రీ మానసాదేవి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**వరికుంటపాడు, మేజర్న్యూస్ :** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా మెట్ట ప్రాంత ప్రజల ఆరాధ్య దేవతగా విరాజిల్లుతున్నటువంటి శ్రీ మానసాదేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలిసి ఉన్నటువంటి శ్రీ మానసాదేవి అమ్మవారి 11వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు చల్లా వంశస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కానున్నాయి. గణపతి పూజ పుణ్యాహవచనం, నవగ్రహ మండపారాధన, సహస్ర దీపాలంకరణ, వంటి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అదేవిధంగా 21వ తేదీ శనివారం ఉదయం గణపతి పూజ శ్రీ సూక్త సర్వసూక్త సహిత మానసా దేవి హోమం చండీ హోమం మహా నివేదం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించబడును. సాయంత్రం 6 గంటల నుండి అమ్మవారి గ్రామోత్సవం జరుగును చివరి రోజు ఆదివారం వాల్మీకి పూజ సహస్రనామార్చనతో కుంకుమ పూజ పొంగల్లు మహా నివేదన తీర్థప్రసాదాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలకు మూడు రాష్ట్రాల నుంచి భక్తులు హాజరు అవుతారని వాటికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

భక్తులందరూ విరివిగా పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలను పొందాలన్నారు. ఆలయాన్ని పలు రకాల విద్యుత్ దీపాలు పలు రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు.

# నేటి నుంచి సీతారాముల ఉత్సవాలు

**ఉదయగిరి, మేజర్న్యూస్ :** మండలంలోని సున్నం వారి చింతల్లో శుక్రవారం నుంచి ఆదివారం వరకు శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో సీతారాముల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు గణపతి పూజ, కలశ పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ మండపరాధన, స్వామి వార్లకు పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు అలంకరణలు, సాయంత్రం విశేష పూజలు రాత్రికి గ్రామోత్సవం, శనివారం ఉదయం సీతారాముల కల్యాణ మహోత్సవం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామోత్సవం, ఆదివారం వసంతోత్సవం ఉట్టి కొట్టుట, పారువేట, పొంగళ్ల కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ



**మర్రిపాడు, మేజర్న్యూస్ :** మర్రిపాడులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని మండల ఎంఈఓ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో 1 నుంచి 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు నిత్యాన్నదాత శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ కంచి పరమేశ్వరరెడ్డి దాతృత్వంతో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిపాడు నందు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున కార్యక్రమానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె తెలిపారు.

# నేడు రెవెన్యూ దినోత్సవ కార్యక్రమం



**వింజమూరు, మేజర్న్యూస్ :** వింజమూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవ కార్యక్రమం నిర్వహింపబడుతుందని తహసిల్దార్ ఎస్ఎం హమీద్ తెలిపారు. వీఆర్వోలు వీఆర్ఏ రైతులతో ఇతర సిబ్బందితో జరిగే ఈ కార్యక్రమంలో రెవిన్యూ డే యొక్క ప్రాశస్త్యాన్ని అవసరాన్ని గురించి వివరించడం జరుగుతుందన్నారు. అలాగే రెవెన్యూలో ఉన్న లోపాలను సవరించుకునేందుకు అవసరమైన సూచనలను అందించినట్లయితే తీసుకోబడతాయని తెలిపారు. కావున కావున రెవెన్యూ పటిష్టతకు అవసరమైన సూచనలు సలహాలు రైతులు రెవెన్యూ సిబ్బంది అందిస్తారని తెలిపారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**నెల్లూరు, మేజర్న్యూస్ :** భారత దేశ ప్రజాస్వామ్యానికి నిజమైన గొప్ప నాయకుడిగా, యువతకు ప్రేరణగా నిలుస్తున్న ఐరన్ మ్యాన్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ 55వ జన్మదినం సందర్భంగా ఇందిరా భవనంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం, సమానత్వం, దేశ భద్రత, మహిళా సాధికారత, యువత అభివృద్ధి వంటి అంశాలకు పెద్దపీట పడుతూ, ప్రజల గొంతుగా నిలుస్తూ, నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్నారు. దేశ రాజకీయంలో విలువలు, మానవత్వం, ప్రజాస్వామిక విధానాల పరిరక్షణకు పాటుపడుతున్న రాహుల్‌గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో భారతదేశం మరింత అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, మరొక్కసారి రాహుల్‌గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు పై కార్యక్రమంలో ఏటూరి శ్రీనివాస్ రెడ్డి, బాల సుధాకర్, నెల్రాంబాక మోహన్ రెడ్డి, పప్పర్తి గణేష్ బాబు, హుస్సేన్ బాష, సత్తెనపల్లి బాలయ్య, బిట్ట కిషోర్, రెహ్మాన్, నసీమా, రాజేష్ రెడ్డి, మంజుల, ఇఫ్రాన్, మానస కరుణాకర్, షకీల్, షాన్ వాచ్, ఘుజీబ్, నరేష్, ధనుంజయ్, శివ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# విధ్వంసపాలపాలన నాడు.. అభివృద్ధి పాలన నేడు



- బాబాయ్‌పై గొడ్డలిపోటు
- తల్లి, చెల్లికి వెన్నుపోటు
- వైసీపీ నేతల అవాకులు చవాకులు

సమించబోము : టీడీపీ నేతల ధ్వజం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నాటి వైసిపి పాలన విధ్వంసాల, అవినీతి, అరాచకాల మయం, నేటి కూటిమిపాలన అభివృద్ధి, సంక్షేమాల పర్వం అని, వైసిపి నేత బాబాయ్‌కు గొడ్డలిపోటు, తల్లి, చెల్లికి వెన్నుపోటు అందరికీ తెల్సిందేనని, వైసిపి నేతల అవాకులు, చవాకులు సహించబోమని, అన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని ఆత్మకూరు తెలుగుదేశం నేతలు తీవ్రంగా ధ్వజమెత్తారు. గురువారం స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు ప్రసంగించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ప్రసంగిస్తూ నాడు వైసిపి పాలన ప్రజావేదిక కూల్చి విధ్వంసాలతో ఆరంభమైందని, అవినీతి, అక్రమాలు, అక్రమకేసులు, వేధింపులు, వివిద స్కామ్‌లు, మాఫియాలతో కొనసాగిందని, అన్నింటినీ గమనించిన ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, ప్రతిపక్షహెూదా కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఇటీవల వైసిపి నాయకులు తెలుగుదేశం పాలనను విమర్శిస్తూ ఒక పుస్తకం విడుదలచేయడం అత్యంత విడ్డూరంగా ఉందన్నారు. వైసిపినేతల విమర్శలు గురివిందగింజను తలపిస్తుందని, వారి అవాకులు చవాకులను తామె సహించబోమని, తగినరీతిలో సమాధానమిస్తామని ఆయన పేర్కొన్నారు. తమ కూటమిపాలన ఆరంభంలోనే ఇచ్చిన హామీల మేరకు పెన్షన్‌ను 1000 రూపాయలు పెంచి నాలుగువేలను ఇళ్ళవద్దనే పంపిణీతో ప్రారంభమైందని, ఇసుకను ఉచితం చేశామని, మహిళలకు ఉచితంగా 3గ్యాస్‌సిలిండర్లు ఇచ్చామని, చదువుతున్న విద్యార్థులు ఎందరున్నా వారి తల్లులకు తల్లికివందనం నగదు వారి ఖాతాల్లో జమచేశామని, ఈనెలలో రైతులకు అన్నదాత సుఖీభవ నగదు ఇవ్వనున్నామని, ఆగస్టు 15నుండి మహిళలకు ఉచిత బస్‌ప్రయాణం కల్పించనున్నామని, వైసిపి రాష్ట్రాన్ని అప్పులమయంచేయగా అనుభవశాలి, పాలనాదక్షుడు చంద్రబాబునాయుడు ఆ పరిస్థితిని గాడిలో పెడుతూ అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు, గ్రామీణ రహదారులు తదితర అభివృద్ధి సాధిస్తూనే అంచెలంచెలుగా సంక్షేమపథకాలు అమలు చేస్తున్నారని చంద్రారెడ్డి పేర్కొన్నారు. జగన్‌పాలనలో ఇసుక ఇక్కట్లు, మాఫియా, భూదందాలు, నవరత్నాలను నకిలీరత్నాలుగా నిలపడం, రౌడీరాజ్యం, బూతుపురాణం సాగించారని, అవినీతికి, అక్రమాలకు పాల్పడినవారంతా నేడు జైళ్ళకు వెళుతున్నారని, ఆపాలనలో అధికారులు పలువురు జైళ్ళపాలయ్యారని ఆయన తీవ్రంగా విమర్శించారు. మేకపాటి గౌతంరెడ్డి మంత్రిగా ఉండగానే ఇక్కడ నిర్మించాల్సిన పరిశ్రమ కడపజిల్లాకు తరలివెళ్ళిందని, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి టోల్‌గేట్‌పేరుతో అవినీతికి పాల్పడి కేసులు ఎదుర్కొంటున్నారని, ఆత్మకూరులోని సొసైటీలో అవినీతి చోటుచేసుకుందని, అన్నింటినీ వెలికితీస్తామని చంద్రారెడ్డి హెచ్చరించారు. వైసిపి పాలనతో విసిగివేసారిపోయిన ప్రజలు 11సీట్లకే పరిమితం చేశారని, వారి వైఖరిమారకుంటే రానున్న ఎన్నికల్లో మరింతగా బుద్ధిచెబుతారని చంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి మాట్లాడుతూ.. వైసిపి అరాచక, అవినీతి పాలనను దుయ్యబడుతూ వాసిలిలో వైసిపి వారు పాల్పడిన అవినీతి, 13లక్షల రూపాయల రికవరీ ఆదేశాలను చూపుతూ తెలుగుదేశం పాలన అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా భావించి సాగుతుందని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ నాయకురాలు పులిమి శైలజారెడ్డి, పట్టణ టీడీపీ ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, టిడిపినేత పరిటాల సత్యనారాయణ, తదితరులు వైసిపి పాలన అరాచకాలను, కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే అమలుచేస్తున్న సంక్షేమపథకాలు, సాధించిన అభివృద్ధిని గురించి పేర్కొంటూ వైసిపి నేతల విమర్శలను తీవ్రంగా ఖండించారు. ఈసమావేశంలో తెలుగుదేశం నాయకులు సాగునీటిసంఘ చైర్మెన్ మాదాల మస్తాన్‌నాయుడు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, పి.జయాకర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారాలు లేని ఉత్సవ విగ్రహాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో హెరాహెరీరీ పోటీలు పడి సాధించుకునే జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యత్వ పదవులు ఎలాంటి అధికారాలు లేని ఉత్సవ విగ్రహాల్లాగా కొనసాగ్నితున్నాయి. గ్నతంలో పలుద పాలుగా జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులకు అధికారాలివ్వాలని, ప్రత్యేక నిధులివ్వాలని తమ యూనియన్ ద్వారా పోరాటాలు కూడా చేశారు. అయినా ఫలించలేదు. అయితే ఎన్నికల సమయంలో మాత్రం నాయకులు ఎగ్నబడి మరీ పార్టీల టిక్కెట్లు పొంది వ్యయప్రయాసలతో పోటీలు చేస్తుం టారు. గతంలో ఎన్నికైన వారి పదవీగ్నిడువు 2019లో ముగియగా మూడున్నరేళ్ళ క్రితం ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడం, కోవిడ్19 కారణంగా ఈ ఎన్నికలు వాయిదా పడడం తెల్సిందే. మళ్ళీ ఎన్నికలు త్వరలో జరపాలని ఎన్నికల కమీషన్, ఇపుడిపుడే వద్దు అని రాష్ట్ర ప్రభుత్వం బావిస్తున్న పరిస్థితి కాగా కోర్టులో ఈవిషయమై ఫిర్యాదులు చేయడం, వాదోపవాదాల అనంతరం మార్చిలో ఎట్టకేలకు ప్రాదేశికాల ఎన్నికలు జరిగాయి. కోర్టు ఆదేశాలతో ఆగిన ఓట్లలెక్కింపు ఆ గ్నిగా మరో రెండునెలల అనంతరం నిర్వహించారు. కాగా జెడ్పిటిసి సభ్యులు మండల స్థాయిలో ఓటర్లచే ఎన్నుకోబడడం వారిలో ఒకరిని జెడ్పి చైర్మెన్గా ఎన్ను కోవడం, అనంతరం జెడ్పీచైర్మెన్ అధికారాలు చెలాయిస్తుండగా మిగ్నితా సభ్యులు మాత్రం ఎలాంటి అధికారాలు, ప్రత్యేక నిధులు లేకుండా ఐదేళ్ళపాటు కొనసాగితుండడం, అలాగే ఎంపిటిసి మెంబర్లుగా ఎన్నికయ్యే వారిలో ఒకరు మండలాధ్యక్ష పదవికి ఎన్నిక కావడం, మిగ్నతావారు మాత్రం ఐదేళ్ళు ఉత్సవ విగ్రహాల్లాగా రెండు నెలలకొకదపా జరిగే సమావేశాలకు పరిమితమవుతూ ఐదేళ్ళు కొనసాగ్నిడం తెల్సిందే. అయితే గ్నత నాలుగు ఎన్నికల నుండి ఈ వ్యవస్థను మార్చి పాత విధానం మార్చాలని కోరుతూ నే ఉన్నా ఆనిర్ణయం కేంద్రస్థాయిలో జరగాలంటూ యధావిధిగా కొనసాగిస్తున్నారు. సరే ప్రజలచేత ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకోబడే జెడ్పిటిసి, ఎంపిటిసిలు చిన్నపాటి ప్రజా సమస్యలు తీర్చగాలిగేలా ప్రత్యేక నిధులు కేటాయింపు చేయాలని కూడా గతంలో పలు దపాలు ఆయా ప్రతినిధులు కోరినా ప్రభుత స్వాలు పట్టించుకోలేదు.

# ఆత్మకూరుకు రాని బస్సులతో ప్రయాణీకుల అవస్థలు

- దశాబ్దాలతరబడి పట్టించుకోని అధికారులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు- ముంబాయి రహదారి ఉంది.. బైపాస్రోడ్డు ఉంది.. డివిజన్, మున్సిపల్, నియోజకవర్గ కేంద్రంగా ఉంది.. అయినా అనేక ఆర్టీసీ బస్సులు పట్టణంలోకి రావు. రెండుదశాబ్దాలకు పైగా పోరాటాలు చేసిన ప్రయాణీకులు, సమావేశాలు నిర్వహించిన నాయకులు, ప్రజాప్రతినిధులు అలసి పోయారు. కానీ ప్రయాణీకుల సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. అగ్నిచాట్లు తప్పడం లేదు. అదనపు భారం అనివార్యంగా ఉంది. ఇదంతా నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణ పరిస్థితి. నెల్లూరు-ముంబాయి రహదారికి 3కిలోమీటర్ల దూరంలో ఆత్మకూరు పట్టణం ఉంది. అదే ఈపట్టణానికి రవాణాపరంగా శాపంగా ఉందని సర్వత్రా భావిస్తున్నారు. గ్నతం లో అన్నీ ఆర్టీసీ బస్సులు జాతీయరహదారిపై నెల్లూరుపాళెం కూడలినుండి ఆత్మకూరు పట్టణంలోకి వచ్చి వెళుతుండేవి. వచ్చి వెళ్ళడానికి ఓ 10నిముషాల సమయం పడ తుంది. కానీ కొంతకాలం క్రితం ఇతర జిల్లాలకు చెందిన బస్సులను బైపాస్డర్లు అంటూ ఆత్మకూరు పట్టణంలోకి రాకుండా నెల్లూరుపాళెం నుండే రాకపోకలు సాగించసాగారు. క్రమీణా ఈజిల్లాలోని ఉదయగిరి, వాకాడు, నెల్లూరు డిపోలకు చెందిన బస్సులు కూడా పట్టణంలోకి రాకుండా నేరుగా నెల్లూరుపాళెంమీదుగా రాకపోకలు ని గిస్తున్నారు. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలకు చెందిన కర్నూలు, కడప, అనంతపురం, బనగానపల్లి, పుట్టపర్తి, కళ్యాణదుర్గం తదితర డిపోల బస్సులు, ఉదయగిరి, నెల్లూరు, వాకాడు డిపోలకు చెందిన బస్సులన్నీ ఆత్మకూరు పట్టణంలోకి రాకుండా వెళుతుండడంతో ప్రయాణీకులు ఆయా ప్రాంతాలకు వెళ్ళాలంటే నెల్లూరుపాళెంకు చేర కొని బస్సెక్కాల్సి ఉంది. ఆయా ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణీకులు నెల్లూరుపాళెం వద్ద దిగాల్సి ఉంది. నెల్లూరుపాళెం నుండి 20రూపాయల అదనపుభారం వెచ్చించి ప్రయాసతో ఆటోల్లో ప్రయాణించాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఇతర జిల్లాలకు చెందిన బస్సులు రాత్రివేళల్లో. అర్థరాత్రి, తెల్లవారుఝామున నెల్లూరుపాళెంకు వస్తుంటా యి. ఆసమయంలో దిగే ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బందిపడుతుంటారు. ఎవరైనా దూరప్రాంతాలనుండి ఆయా బస్సుల్లో వచ్చేవారు ఆసమయంలో ఆటోలు లేక కూడా ఇబ్బందిపడుతుంటారు. అప్పుడప్పుడూ కొందరు విద్యార్థినిలు, ఉద్యోగినిలు ఒంటరిగా వచ్చి అక్కడ దిగుతుంటారు. ఆసమయంలో వారి పరిస్థితి అత్యంత ఆందోళనకరం గా ఉంటుంది. ఓవైపు ఆటోలకు అదనపు వ్యయం చేయడం, రాత్రివేళ ఆందోళనకు గురవుతుండడం, కనీసం జిల్లాలోని ఉదయగిరి మార్గానికి వెళ్ళాలన్నా ఆటోలో నెల వారుపాళెంకు వెళ్ళాల్సి రావడం ఎంతో వ్యయప్రయాసలతో కూడుకుంటోంది. ఈపరిస్థితిని గమనించిన ఆత్మకూరుకు చెందిన ప్రముఖ నాయకుడు అల్లారెడ్డి కృష్ణారెడ్డి రెం డుదశాబ్దాలక్రితమే ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడంతోపాటు సంవత్సరాల తరబడి పోరాటం చేశారు. 2009 లో ఆత్మకూరు శాసనసభ్యులుగా ఎన్నికై రాష్ట్ర ఆర్థి కశాఖామంత్రిగా వ్యవహరించిన ఆనం రామనారాయణరెడ్డి ఈపరిస్థితిని గ్నమనించి అప్పట్లో ఆర్టీసీ రీజనల్, జోనల్, డివిజన్, డిపో స్థాయి అధికారులతో ఓ ప్రత్యేక సమా వేశం నిర్వహించి ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రయాణీకులను రప్పించి ఇతర జిల్లాల, ఇతర డిపోల బస్సులు ఆత్మకూరు పట్టణంలోకి రానందున ఎంతగా ఇబ్బంది పడుతున్నారో వివరించారు. సమస్య తీవ్రంగా ఉందని, సత్వరమే చర్యలు తీసుకోవాలని రామనారాయణరెడ్డి ఆదేశించారు. అన్నింటికి సరేసరే అంటూ ఇతర డిపోల అధి కారులతో మాట్లాడుతామని, అన్ని బస్సులు ఆత్మకూరు పట్టణంలోకి వచ్చివెళ్ళేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారేకానీ అలాంటి చర్యలు లేనేలేవు. కాగా నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై అభయాంజనేయస్వామి విగ్రహం వద్దనుండి ఆత్మకూరు పట్టణానికి ఓ బైపాస్ రోడ్డు ఉంది. నెల్లూరు వైపునుండి వచ్చే బస్సులు బైపాస్ రోడ్డు మీదుగా ఆత్మకూరులోకి వచ్చి ఇక్కడనుండి నెల్లూరుపాళెంకు వెళ్ళే అవకాశం ఉంది. కడపవైపు నుండి వచ్చే వాహనాలు కూడా నెల్లూరుపాళెం నుండి ఆత్మకూరుకు వచ్చి అక్కడనుండి బైపాస్ రోడ్డుమీదుగా జాతీయరహదారిపైకి వెళ్ళవచ్చు. కానీ ఇంతగా ప్రయాణీకులు ఇబ్బందిపడుతున్నా, గ్నితంలో ఆత్మకూరుకు చెందిన పలువురు ప్రజాస ంఘాల ప్రతినిధులు ఇక్కడకు విచ్చేసిన రవాణాశాఖామంత్రి పినిపే విశ్వరూప్కు ఈవిషయమై వినతిపత్రం సమర్పించినా ఎవరూ స్పందించడం లేదు. గ్నత ఏడాది ఇక్కడ కు వచ్చిన రవాణాశాఖామంత్రికి కూడా వినపత్రం ఇచ్చినా ఫలితం లేకపోయింది. ప్రయాణీకులు తీవ్రంగా వ్యవప్రయాసలతో అగ్నిచాట్లు పడుతున్నా సంబంధిత అధికార లు ఎందుకు స్పందించడంలేదు అని సర్వత్రా ప్రశ్నిస్తున్నారు. దూరం తగ్గుతుందన్న కారణంగా బస్సులన్నింటిని బైపాస్లుగా నడిపితే ప్రభుత్వరంగ్న సంస్థకు భావ్యమేనా అని కూడా ప్రశ్నిస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలోకి వచ్చి బైపాస్మర్గంలో వెళితే కేవలం 10నిముషాల సమయం పడుతుంది. అసలు ఉదయగిరి మార్గానికి వెళ్ళాలం టే సాధారణ ప్రజలతోపాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రజల అవసరాన్నిబట్టి, అనుకూలతనుబట్టి బస్సులను నడపాల్సిన బా ధ్యత ప్రభుత్వరంగ్నా సంస్థ ఆర్టీసీకి లేదా, అదీగాక సంస్థ నేడు ప్రభుత్వసంస్థగా ఉన్నందున మరింత బాధ్యతకాదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొన్ని బస్సులనైనా నడపా లని కోరుతున్నారు. చెన్నై తదితర ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థినిలు, ఉద్యోగినిలు తీవ్ర ఆందోళనకరంగా ప్రయాణాలు చేస్తున్నారు. మరి ఎవరైనా స్పందిస్తారేమో, చర్యల కు పూనుకుంటారేమో చూడాల్సి ఉంది.

# ప్రణాళిక ప్రకారం ట్రాన్స్‌ఫార్మర్స్ మెయింటెనెన్స్ పనులు

## డైకస్రోడ్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరు శింగిరి లక్ష్మీభాయి

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నెల్లూరు టౌన్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ ఆధీనంలో ఉన్న డైక స్రోడ్ సెక్షన్ పరిధిలో సూపరిండెంటింగ్ ఇంజనీరు విజయన్, టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం.శ్రీధర్ ఆదేశాలు.. రాజేంద్రనగర్ సబ్డివి జన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి కిరణ్కుమార్ దిశ నిర్దేశిత మార్గదర్శకాలతో ప్రణా ళిక ప్రకారం ట్రాన్స్‌ఫార్మర్స్ మెయింటెనెన్స్ (నిర్వాహణ) పనులు చేపడుతున్నట్లు అసిస్టెంట్ ఇంజనీరు శింగిరి లక్ష్మీభాయి తెలిపారు. గురు వారం డైకస్రోడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో జరుగుతున్న ట్రాన్స్‌ఫార్మర్స్ మెయింటెనెన్స్ పను లను పరిశీలించిన అసిస్టెంట్ ఇంజనీరు శింగిరి లక్ష్మీభాయి మాట్లాడుతూ.. ట్రాన్స్ ఫార్మర్లలో చోటుచేసుకునే సాధారణ లోపాలను ముందు గానే గుర్తించి తక్షణ చర్యలతో మరమ్మత్తులు చేపట్టడం, కేబుల్ నాణ్యత, ఇతర స్థితిగతులను పరిశీలించడం. సెక్షన్ వైర్లు సక్రమంగా ఉన్నాయా.. లేదా.. కనెక్షన్ టెర్మినల్‌ను తనిఖీ చేయడం, భద్రతా ప్రమాణాలు పాటించడం. సాలిడ్ కోర్ ఇన్సులేటర్స్ పని తీరును పరిశీలించడం వంటి అంశాలను క్షుణ్ణంగా గుర్తించడం జరిగిందన్నారు. గురు వారం 5(ట్రాన్స్ ఫార్మర్లకు ట్రాన్స్‌ఫార్మర్స్ మెయింటెనెన్స్ (నిర్వాహణ) పనులు చేపట్టడం జరిగిందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్ మెయింటెనెన్స్ (నిర్వాహణ) పనులను ఒక ప్రణాళిక ప్రకారం సకాలంలో చేపట్టడం వల్ల ఎలాంటి విద్యుత్ అంతరాయా లకు తావులేకుండా నిరంతర కరెంట్ సరఫరా అందించే అవకాశం ఉంటుం దన్నారు. ట్రాన్స్ ఫార్మర్స్ మెయింటెనెన్స్ పనులు జరుగుతున్న సమయంలో సంబంధిత సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరు అందుబాటులో ఉండి పనుల పురో గతిని పర్యవేక్షించడం ద్వారా వినియోగదారు లకు నమ్మకం కలిగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్ సంస్థ అభి వృద్ధిలో కీలకభాగస్వాములైన వినియో గదారుల అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తప్పక స్వీకరిస్తామని, తక్షణ స్పందనతో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో ముందుం టానని, వినియోగదారుల సౌకర్యార్థం నాణ్యమైన



కరెంట్ సరఫరా అందించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటూ కృషి చేస్తామని స్పష్టం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్స్ మెయింటెనెన్స్ పనుల్లో డైకస్రోడ్ సెక్షన్ లైన్‌ఇన్స్పెక్టర్ సతీష్, లైన్మెన్ రమేష్, సిబ్బంది సుధాకర్, యాసిర్, సర్దార్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన (యానాది) విద్యా చైతన్య యాత్రలు పోస్టర్ ఆవిష్కరణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతిజయవర్ధన్‌తో కలిసి గిరిజన ( యానాది) విద్యా చైతన్య వేదిక అధ్యక్షులు పులి చెంచయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యానాదులలో అక్షరాస్యత మీద, విద్యా ప్రమాణాలు గూర్చి యానాదుల దయనీయ పరిస్థితులు, ఆధార్ కార్డుల గురించి వారికి వివరించారు. అలాగే త్వరలో గిరిజన యువత కోసం నిర్వహించ తలపెట్టిన క్రికెట్ టోర్నమెంట్ గురించి తెలిపారు. పులి చెంచయ్య గిరిజన (యానాది) విద్యా చైతన్య వేదిక ఆధ్వర్యంలో అన్ని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించామని తెలిపారు. యానాదులలో విద్యా చైతన్యం కోసం గిరిజన (యానాది) విద్యా చైతన్య యాత్రలు ప్రారంభం చేస్తామని తెలిపారు . అందులో భాగం అయిన గిరిజన యానాది విద్యా చైతన్య యాత్రలు పోస్టర్‌ను కలెక్టర్‌కి చూపించారు. పోస్టర్‌ను ఆసక్తిగా చూసి యానాదులలో అక్షరాస్యత శాతం పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చెప్పారు. గిరిజన యానాది విద్యా చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించి ప్రతి ఒక్క గిరిజన బిడ్డ చదువు కోవాలని తెలిపారు. గిరిజన విద్యా చైతన్య వేదిక నాయకులు అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యా చైతన్య వేదిక నాయకులు మానికల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు





**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరుబ్బగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శనివారం నిర్వహించబోవు జిల్లాస్థాయి యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. దాదాపు పదివేల మందికి పైగా యోగ ఔత్సాహికులు హాజరయ్యే అవకాశం ఉందని, అందుకు తగ్గట్లుగా విశాలమైన మాట్, సౌండ్ సిస్టం, బారికేడింగ్, తదితర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదేరోజున విశాఖపట్నంలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు హాజరయ్యే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో, గ్రామ సచివాలయ పరిధిలో యోగా కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

## మాల్యాద్రిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ వైసీపీ, ఎస్సీ సెల్ నాయకులు పరుసు మాల్యాద్రి బుడమ గుంట కాలనీ వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. అనంతరం 108 అంబులెన్స్‌లో కావలి ఏరియా వైద్యశాల నందు ఎమర్జెన్సీ విభాగం నందు చికిత్స తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న కావలి వైసీపీ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఏరియా వైద్యశాలకు వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యం కోసం డాక్టర్స్ తో మాట్లాడి నెల్లూరు ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు

## ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

▶ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు–ముంబాయి జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు, మరణాలు సంభవించకుండా అవసరమైన ప్రత్యేక చర్యలు జాతీయ రహదారి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కోరారు. ఈ మేరకు భారత జాతీయ రహదారుల అధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. నెల్లూరు–ముంబాయి జాతీయ రహదారి ఆత్మకూరు నియోజకవర్గంలో సంగం మండలం జెండాదిబ్బ నుండి జిల్లా సరిహద్దు బాట వరకు విస్తరించి ఉందన్నారు. జాతీయ రహదారి నిర్వహణ చాలా నాసిరకంగా ఉందని, ముఖ్యంగా ప్రమాద హెచ్చరికలు లేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అంతేకాక సైన్ బోర్డులు, రోడ్డు మార్కింగ్, లైటింగ్, గుంతలు పూడ్చడం డ్రెయిన్లు, జంక్షన్ల అభివృద్ధి లేని కారణంగా ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. గతంలోనూ ఈ విషయమై లేఖ ద్వారా అధికారులకు సూచించినట్లు తెలిపారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రయాణాలు సాగించే వారికి రక్షణ లేకుండా పోయిందని, ముఖ్యంగా ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు ఈ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయమై మా దృష్టికి కూడా తీసుకొచ్చారని అన్నారు. వెంటనే అధికారులు ఆత్మకూరు నియోజకవర్గంలోని జాతీయ రహదారి అభివృద్ధి పనులు చేపట్టి అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు జాతీయ రహదారి ప్రమాణాలకు తగ్గట్లుగా రోడ్డు పనులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నామని విక్రమ్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్మికుల నిరసనప్రదర్శన




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఆర్టీసీ డిపో గ్యారేజి ఎదుట స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం వివిధ సమస్యలు పరి ష్కారం కానందున నిరసన ప్రదర్శన నిర్వహించారు. 10గంటల పని విధానం, మహిళలకు రాత్రివేళ షిఫ్ట్‌డ్యూటీలు తదితరాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపోకమిటీ గౌరవాధ్య క్షుడు షేక్ మొహ్మదాలీ, రీజనల్ వైస్‌ప్రెసిడెంట్ యు.నరశింహులు, కార్యదర్శి ఏ.వెంకటేశ్వర్లు, ప్రచారకార్యదర్శి ఎం.చెన్నయ్యలు ప్రసంగిం చారు. కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్‌కోడ్‌లు అమలుచేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్నియూనియన్ల జాయింట్‌యాక్షన్‌కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఖాజారంతుల్లా, యు.పెంచలయ్య, ఎస్.శ్రీనయ్య, ఎన్.పెంచలయ్య, నబీఖాన్, ఇస్మాయిల్, అలీఅహ్మద్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రపు డెక్కను తొలగించి ఘాట్ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచండి

## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పండుగగా గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ బారాషాహీద్ దర్గా గంధ మహోత్సవాలను పురస్కరించుకొని స్వర్ణాల చెరువులోని గుర్రపు డెక్క ఆకును పూర్తిగా తొలగించి, ఘాట్ ప్రాంతంలోని చెరువు నీరు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక బారా షహీద్ దర్గా స్వర్ణాల చెరువు ప్రాంతంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న గుర్రపు డెక్క ఆకు తొలగింపు పనులను కమిషనర్ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జూలై నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రొట్టెల పండుగను పురస్కరించుకొని దర్గా ప్రాంగణం మొత్తం అత్యంత పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. స్వర్ణాల చెరువును పరిశుభ్రంగా ఉంచేందుకు గుర్రపు డెక్క ఆకును పూర్తిస్థాయిలో తొలగించి, ఘాట్ పరిసర ప్రాంతాలలో నీరు స్వచ్ఛంగా ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. ఘాట్ ప్రాంతంలోని నీటిలో ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగించి, చెరువులో వ్యర్థాలు వేయకుండా అదేవిధంగా దర్గా ప్రాంగణంలో బహిరంగ ప్రదేశాలలో ఏలాంటి వ్యర్థాలు వేయకుండా నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక స్టోన్ హౌస్ పేట 8/2 సచివాలయాన్ని కమిషనర్ సందర్శించారు. సచివాలయం పరిధిలో జరుగుతున్న ప్రాపర్టీ టాక్స్ రీ సర్వే పనుల రికార్డులను తనిఖీ చేశారు. క్రమం తప్పకుండా నిర్దేశించిన ప్రాపర్టీ టాక్స్ రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం లక్ష్మీసాయి నగర్, చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు, నారాయణ మెడికల్ కళాశాల రోడ్డు తదితర ప్రాంతాలలోని భవనాలను కొలతలు వేసి అసెస్మెంట్ డిమాండ్‌తో సరిపోల్చి చూశారు.

అనుమతుల మేరకే భవన నిర్మాణాలు జరిగేలా పర్యవేక్షిం చాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవిన్యూ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మా బడి మాకు కావాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఎక్కువ శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న తరుణంలో సుమారు కిలోమీటర్లు దూరంలో పిల్లల్ని తీసుకుపోయి తీసుకురావాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలను ప్రస్తుత ఏడాది మారుస్తుండడంతో విద్యార్థులతో పాటు వారికి తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేస్తూ గురువారం పాఠశాల ముందు వారి ఆవేదనను వ్యక్తపరిచారు. వివరాల్లోకి వెళితే హరిపాడు మండలంలోని భీమవరం(వడ్డీ పాలెం) లో గత 50 సంవత్సరాలు నుంచి ప్రాథమిక పాఠశాల మా గ్రామంలో ఉంది. పూర్వం విద్యార్థులు ఆ బడిలో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉన్నారు. కానీ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు, నాలుగు తరగతులు విద్యార్థుల్ని నడుమూరుకు పోవాలని స్కూల్ మేడం చెప్పారు కానీ మేము రెక్కాడితే కానీ డొక్కాను పరిస్థితి సుమారు కిలోమీటర్ దూరం పిల్లలను తీసుకుపోవే పరిస్థితి లేదని మాకు మా ఊర్లోనే బడి కావాలని మేము దీని కోసం ఎంత దూరమైనా వెళ్లామని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. మా బడిలో 12 మంది పిల్లలు ఉంటే బడి ఏరేదికి చోటకి ఎందుకు మారుస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు వడ్డీపాలెం గ్రామం ప్రాథమిక పాఠశాల నందు నిరసన తెలుపుతూ మా బడి మాకు కావాలని అంటున్నారు. కావున ఉన్నత శాఖ విద్యాశాఖ అధికారులు ఈ సమస్యను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవలో ఎమ్మెల్యేలు కాకర్ల, సాంబశివరావు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, పర్చూరు ఎమ్మెల్యే వేలూరు సాంబశివ రావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి సేవలో తరించారు. ముందుగా ఆలయ ప్రదక్షిణ చేసి పురోహితుల ద్వారా ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. ఆలయ చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి వేద పండితులు అతిథులకు ఘన స్వాగతం పలికి, శాలువ పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ ఆలయం చాలా పురాతనమైనదని చారిత్రాత్మకమైనదని తెలిపారు. మహిమాన్వితమైన ఈ నీలగిరి పర్వతంపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి శ్రీ గృహ మల్లేశ్వర స్వామి కొలువై ఉన్నారని వారి ఆశీస్సులతోనే ఈ గ్రామంతోపాటు పరిసర గ్రామాలన్నీ



శాంతి సౌభాగ్యాలతో వెలసిల్లుతున్నాయని తెలిపారు. అలాగే ఈ ప్రాంతాన్ని కాపాడేందుకు క్షేత్ర పాలకుడై శ్రీ ఆంజనేయ స్వామి కొలువుదీరియున్నారన్నారు. కార్యక్రమంలో లెక్కల లక్ష్మీ కాంతమ్మ, ఉండేలా గురువారెడ్డి, చీకుర్తి రవీంద్ర బాబు, కాకర్ల వెంకట్, మాలేపాటి చైతన్య నరసింహారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

సూర్య

విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# రంగనాథ స్వామికి జ్యేష్టాభిషేకం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం రంగనాయకుల పేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం నందు జూన్ 20వ తేదీ శుక్రవారం మిథున మాసం రేవతి నక్షత్రము సందర్భంగా ఉదయం 9 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి విశేష తేనెతో జ్యేష్టాభిషేకం, సాయంత్రం 5.30 గంటలకు గోపురోత్సవం జరుగును. భక్తులందరూ విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# కాకాని ముందస్తు బెయిల్ పిటిషన్ల విచారణ వాయిదా



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రిమినల్ కేసులో నిందితుడైన మాజీ మంత్రి, వైసిపి నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డి దాఖలు చేసిన యాంటిసిపేటరీ బెయిల్ పిటీషన్లు వాయిదా పడ్డాయి. జిల్లా కోర్టులో గురువారం విచారణకు వచ్చిన నేపథ్యంలో కేసులకు సంబంధించిన సీడీ ఫైళ్లు రాకపోవడంతో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభ్యర్థన మేరకు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను ఈనెల 23కు వాయిదా వేస్తూ జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ గురువారం వాయిదా వేశారు. అలాగే వెంకటాచలం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రిమినల్ కేసులో నిందితుడైన మాజీ మంత్రి వైసీపీ నాయకులు కాకాని గోవర్ధన్ రెడ్డి దాఖలు చేసిన యాంటిసిపేటరీ బెయిల్ పిటిషన్ అదనపు జిల్లా కోర్టులో గురువారం విచారణకు వచ్చింది. కేసుకు సంబంధించిన సిడి రాకపోవడంతో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభ్యర్థన మేరకు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను ఈనెల 24 వాయిదా వేస్తూ నెల్లూరు 4వదనపు జిల్లా జడ్జి కే.శ్రీనివాసరావు గురువారం ఉత్తర్వులు చేశారు.